# Gurajada School

## CANTONMENT, VIZIANAGARAM



# NEWS LETTER

Vol : 1 Issue : 1

November 2024

## Inside....

#2 Historical Recollections

#3 2023-24 SSC School Toppers

#4 School Achievements

#5 School Achievements

#6 Articles

#7 Articles

#8 Correspondent's Voice

## EDITORIAL BOARD

Editor :
Dr. M.V.R.Krishnaji
B.Tech, M.Sc, M.Phil, PGDGC, Vidwan (Hindi), Ph.D.

Members :
Smt. M. Swaroopa
M.A (Eng. Lit), M.Ed.

Sri Pudi Sekhar
M.Com., M.Ed.

Sri P. Ramesh
M.Sc., B.Ed.

Smt. B. Pushpalatha
M.A, M.Ed.

## EDITOR'S VOICE

శుభాభినందనలతో....

1998 లో ప్రారంభమైన మన గురజాడ స్కూలు నేటికి సుమారు 26 సంవత్సరాలు దాటింది. నేను ఈ సంవత్సరం సెప్టెంబరు నుండి పూర్తి సమయం మన విద్యార్థుల మీదనే దృష్టి పెడుతున్నాను. ఇప్పటికే ఈ 26 సంవత్సరాలలో మన స్కూలు నుండి అనేక వేల మంది ప్రభుత్వ రంగంలో, పారిశ్రామిక రంగంలో మంచి స్థాయిలో ఉండడం జరిగింది. మన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా సుమారు 28 దేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలోనే మన పాఠశాల 25 సంవత్సరాల వార్షికోత్సవం జరుపుకున్నాం. ఇంకా మన విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలంటే నాతో పాటు, మన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం కూడా చాలా అవసరంగా భావిస్తున్నాను .

ఇప్పటికే మన విద్యార్థులు తరగతిలో ఏ ఏ స్థాయిలో ఉన్నారో గమనించండి. ఏ మాత్రం మీ పిల్లలు ఇంటి దగ్గర మీ అంచనాలకు అందకుండా ప్రవర్తన ఉంటే వెంటనే నాకు సమాచారం యివ్వాల్సిందిగా కోరుచున్నాను. ప్రధానంగా హైస్కూలులో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు CBSE సిలబస్‌కు మార్చడం వలన మన శ్రద్ధ ఇదివరకటి కంటే ఎక్కువగా చూపించాల్సిన అవసరం ఉంది. తల్లిదండ్రులకు మరింత చేరువగా ఉండడం గురించి "గురజాడ" పేరు మీద ప్రతీ నెలా ఈ తరహా సంచికలు మన తరగతి గ్రూపు ద్వారా పంపాలని నిర్ణయించడం జరిగింది.

ఆయా సంచికలలో, ఆ నెలలో జరిగిన విద్యార్థుల కార్యక్రమాలు, విశేషాలు, మన పిల్లలతో వ్రాయించిన కథలు, కవితలు కూడా ఉంటాయి. తల్లిదండ్రులంతా మనసు పెట్టి చదవాలనే ఉద్దేశ్యంతో తెలుగులోనే (వీలైనంత వరకు) ప్రచురిస్తాం. చదివిన తర్వాత మీ అభిప్రాయం తెలుపవలసినదిగా విజ్ఞప్తి.

- డా॥ యం. వి. ఆర్. కృష్ణాజీ



**నవంబర్ 14 - బాలల దినోత్సవ శుభాకాంక్షలు**



ప్రారంభ సమావేశ ముఖ్య అతిథి శ్రీ పూసపాటి అశోక్‌గజపతి రాజు గారు
మాజీ కేంద్రమంత్రివర్యులు,




ముగింపు సమావేశ ముఖ్య అతిథి డా॥ బొత్స ఝాన్సీలక్ష్మి గారు
మాజీ పార్లమెంట్ సభ్యురాలు



రెండవ రోజు సమావేశ ముఖ్య అతిథి శ్రీ ఎస్. వెంకటేష్ గారు
నాటి విజయనగరం జిల్లా అటవీశాఖాధికారి



ముగింపు సమావేశ ప్రత్యేక ఆహ్వానితులు డా॥ ఎం. వి. ఆర్. కృష్ణాజీ గారు
పార్వతీపురం మన్యం జిల్లా పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారి



గురజాడ స్కూలు పూర్వవిద్యార్థి డా॥ ఎం. మానస ఎం.డి., జనరల్ మెడిసన్
ఛైర్మన్, మానస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, అనకాపల్లి



గురజాడ స్కూలు పూర్వవిద్యార్థి డా॥ కె. అరుణ్ కాంత్ ఎం.డి.
కమాండెంట్, సి.ఐ.ఎస్.ఎఫ్, విశాఖపట్నం



గురజాడ స్కూలు పూర్వవిద్యార్థి శ్రీమతి ఎం. మాధుర్య
సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్, హైదరాబాద్



ప్రారంభ సమావేశానికి విచ్చేసిన ఆహ్వానితులు

# GURAJADA SCHOOL SSC RESULTS (2023-24)

| S.No | Student Name | H.T. No. | TEL | HIN | ENG | MAT | SCI | SOC | TOTAL | % |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | CH.DAVID PRANAV | 2402100608 | 97 | 97 | 96 | 100 | 99 | 99 | 588 | 98 |
| 2 | SK.THOUFIKA | 2402100660 | 98 | 96 | 97 | 100 | 95 | 99 | 585 | 97.5 |
| 3 | P.POOJITHA | 2402100352 | 96 | 96 | 94 | 100 | 99 | 97 | 582 | 97 |
| 4 | P.HARSHA VARDHAN | 2402100904 | 95 | 95 | 94 | 100 | 98 | 98 | 581 | 96.8 |
| 5 | A.SAILAJA | 2402100718 | 99 | 92 | 95 | 98 | 97 | 95 | 576 | 96 |
| 6 | T.SAI KEERTHANA | 2402100484 | 95 | 98 | 95 | 99 | 92 | 96 | 575 | 95.8 |
| 7 | P.LAASYA SRI | 2402100254 | 99 | 95 | 90 | 100 | 92 | 98 | 574 | 95.66 |
| 8 | S.UDAY ADITYA | 2402100476 | 94 | 97 | 96 | 99 | 93 | 92 | 571 | 66.6 |
| 9 | M.VAMSI KRISHNA | 2402100444 | 99 | 94 | 87 | 98 | 93 | 95 | 566 | 94.3 |
| 10 | K.OMNI | 2402100354 | 98 | 89 | 95 | 100 | 95 | 87 | 564 | 94 |
| 11 | P.SANJANA | 2402100840 | 98 | 90 | 95 | 99 | 96 | 82 | 560 | 93.3 |
| 12 | B.SYAM KUMAR | 2402100378 | 98 | 90 | 92 | 99 | 92 | 86 | 557 | 92.8 |
| 13 | M. DEEPIKA | 2402100256 | 98 | 90 | 89 | 100 | 81 | 98 | 556 | 92.66 |
| 14 | L.GREESHMA | 2402100554 | 92 | 77 | 94 | 98 | 96 | 97 | 554 | 92.3 |
| 15 | T. J PAVAN KUMAR | 2402100716 | 89 | 85 | 85 | 100 | 95 | 94 | 548 | 91.3 |
| 16 | M.LAASYA | 2402100050 | 92 | 82 | 90 | 97 | 96 | 88 | 545 | 90.8 |
| 17 | P.MURALI KRISHNA | 2402100714 | 98 | 80 | 92 | 97 | 83 | 90 | 540 | 90 |
| 18 | S.SOWJANYA | 2402100606 | 90 | 79 | 90 | 99 | 95 | 87 | 540 | 90 |

## 2023-24 SCHOOL TOPPERS



588
600
CH. DANIAL PRANAV
HT. No. 2402100608

585 /600

SK. THOUFIKA
HT. No. 2402100660

582 /600

P. POOJITHA
HT. No. 2402100352

581 /600

P. HARSHA VARDHAN
HT. No. 2402100904

576 /600

A. SAILAJA
HT. No. 2402100718

575 /600

T. SAI KEERTHI
HT. No. 2402100484

574 /600

P. LASYASRI
HT. No. 2402100254

571 /600

S. UDAY ADITYA
HT. No. 2402100476




Winners of Rotary Navatarotsav Competitions ; 1) Ch. Jahnavi (10th) Consolation in Essay Writing, 2) K. Lahari (8th) 2nd Prize in Ellocution, 3) A. Yashmitha (8th) 2nd Prize in Skit Play, 4) P. Bhavyasree (7th) 2nd Prize in Skit Play



Our Students participated State level Taekwon-do competitions on 03rd November 2024 at Tadipatri of Ananthapuram District

List of Winners from our school

1) Y. Karunya (10th) - Gold Medal
2) Tejaswani (7th) - Gold Medal
3) Vishal (5th) - Gold Medal
4) Jayavardhan (5th ) - Silver Medal
5) Omkar Eswar (7th) - Bronze Medal
6) Yasaswani (5th) - Bronze Medal



Winners of Rotary Youth Festival Competitions (Elocution, Essay Writing, Dance and Skit Play) along with out School Teachers Smt. Ramalaxmi (Telugu), Smt. Sailaja (English) and Sri P. Sekhar (Head Master) with High School Students.



Activities of L.K.G. Students ( 2024-25)




Activities of U.K.G. Students ( 2024-25)

# నేను - నా స్కూలు



వై. తులసీ మాధవ్
S/o Y. ANJANEYALU
9వ తరగతి

నేను చదువుతున్న స్కూల్ పేరు గురజాడ స్కూల్. మా స్కూల్ 1998వ సంవత్సరములో స్థాపించారు. ప్రతీ ఫలితాలులోను మా స్కూల్ ప్రథమ స్థానంలో ఉంటుంది. మా స్కూల్‌కి చదువులో మరియు ఆటలలో ఒక మంచి స్థాయిలో బహుమతులు వస్తున్నాయి. మా స్కూల్ ప్రిన్సిపాల్ పేరు కృష్ణాజీ గారు. ఇంక ఉపాధ్యాయులందరు పాఠాలు చాలా ఆసక్తికరంగా బోధిస్తున్నారు. ప్రతిరోజు క్లాస్ టెస్ట్ జరుగుతుంది. అందరి విద్యార్థులను చాలా శ్రద్ధగా గమనిస్తుంటారు. ఈ నాటిక మా స్కూల్ స్థాపించి 26 సంవత్సరాలు పూర్తయింది. ఈ కారణంగా ఒక పెద్ద సిల్వర్ జ్యూబిలీని జరుపుకున్నాము. మా స్కూల్‌లో చదివిన వారు చాలా గొప్పవారయ్యారని చెబుతున్నాం. ఎందుకంటే మా స్కూల్ నుంచి చదివినవాళ్ళు విదేశాలల్లో ఉన్నారు. మా స్కూల్‌కి గురజాడ స్కూల్ అని పేరు ఎందుకు పెట్టారంటే మహాకవి గురజాడ అప్పారావు గారి పేరు ఒక్కసారి స్కూల్ పేరు వింటే అందరికీ గుర్తుస్తుందని పెట్టారు. మా స్కూల్ ప్రసిద్ధమైనది అని చెప్పవచ్చు.

నేను ఫస్ట్ క్లాసులో ఈ స్కూల్‌లో జాయిన్ అయ్యాను. మా స్కూల్‌లో కంప్యూటర్ మరియు లైబ్రరీ క్లాసులు ఉంటాయి. వీటితో పాటు ఆటలు కూడా ఉంటాయి. ప్రతి యేడాది టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థులకు 585 మార్కుల దాటుతున్నాయి. ఈ విధంగా విద్యార్థులను తల్లిదండ్రులు మరియు గురువుల వల్ల అవుతుంది.

ఇప్పుడు నేను 9వ క్లాసు చదువుచున్నాను. ఆనాటి నుండి ఈ నాటి వరకు మా స్కూలు చాలా అభివృద్ధి చెందింది. మరెన్నో బోల్డన్ని జ్ఞాపకాలు మా స్కూలు నాకు ఇచ్చింది. వీటిని ఎప్పుడూ మరువలేమని చెప్పవచ్చు.

# నేను - నా స్కూలు



ఎన్. మనస్విని
D/o N. RAJESH RAJU
9వ తరగతి

మేము కొత్త స్నేహితులను సంపాదించు కోవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం మరియు అక్కడ మా కెరీర్‌ను నిర్మించుకోవడం వంటి పాఠశాల జీవితం మన జీవితంలో ఉత్తమ సమయం. పాఠశాల సమయం మాత్రమే మనం ఎక్కువగా ఆనందించే సమయం మరియు మేము కళాశాలలో ప్రవేశించినప్పుడు మేము ఎల్లప్పుడూ మా పాఠశాల జీవితాలను కోల్పోతాము. పాఠశాల జీవితం మనకు చాలా కొత్త విషయాలను నేర్పుతుంది. మరియు జీవితంలోని సవాళ్లను ఎదుర్కోవడానికి మనల్ని సిద్ధం చేస్తుంది. నేను నా పాఠశాల జీవితాన్ని ప్రేమిస్తున్నాను. మరియు నిజంగా ఆనందించాను. నాకు చాలా మంది స్నేహితులు ఉన్నారు మరియు నా ఉపాధ్యాయులందరూ నన్ను ప్రేమిస్తారు. నేను నా పాఠశాలను ప్రేమిస్తున్నాను. మరియు నా స్నేహితులను కలవడానికి మరియు కొత్త విషయాలను తెలుసుకోవడానికి ప్రతిరోజు అక్కడకు వెళ్లడం నాకు చాలా ఇష్టం. స్కూల్ లైఫ్ నీ లైఫ్‌లో బెస్ట్ టైమ్ అని అందరూ చెబుతూనే ఉంటారు. తమ పెద్దల నుండి ఈ పదబంధాలను వింటున్నప్పుడు, పాఠశాల విద్యార్థులు ఈ జీవితంలో మంచిదని ఆలోచిస్తారు. మేము రోజంతా చేసేది క్లాసులకు హాజరవ్వడం మరియు హోం వర్క్ చేయడం. కాని పాఠశాల జీవితం ముగిసిన తర్వాత, విద్యార్థులు తమ జీవితంలో పాఠశాల జీవితం అత్యుత్తమ సమయం అని తెలుసుకుంటారు. పాఠశాలలో గొప్ప విషయాలను నేర్చుకోవడమే కాకుండా, మీరు కొత్త స్నేహితులను ఏర్పరచుకుంటారు. విభిన్న క్రీడలు ఆడతారు. మరియు మీ జీవితాంతం జ్ఞాపకాలను సృష్టిస్తారు. విద్యార్థులు జట్టు కృషి, మంచి మర్యాదలు మొదలైన అనేక జీవన నైపుణ్యాలను నేర్చుకుంటారు.

ఇది మా స్కూల్. చాలా శుభ్రంగా మరియు శాంతియుతంగా కనిపిస్తుంది. నేను నా స్కూలులో సృజనాత్మకంగా ఎన్నో ప్రక్రియలు నేర్చుకోవడానికి, నాకైతే ఇది ఒక దేవాలయములా అనిపిస్తుంది. మా స్కూల్లో ఎక్కడ చూసినా పచ్చదనాన్ని ఇచ్చే చెట్లు, అలంకారానికి ఉపయోగించే చెట్లు ఎన్నో ఉన్నాయి. మా పాఠశాలలో క్రికెట్, బాస్కెట్‌బాల్, కో-కో, కబడ్డీ, వాలీబాల్ మొదలగు ఆటలు ఆడడానికి విశాలమైన ఆటస్థలం ఉంది. ప్రతీ సంవత్సరం డ్రాయింగ్, సంగీతం, నృత్యం, పెయింటింగ్, గణితం, హిందీ, జి.కె, వంటి అసెన్‌మెంట్స్ నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం అన్ని తరగతులు కలిపి ఒక ఫంక్షన్ నిర్వహిస్తారు. అందుకే నా పాఠశాల అంటే నాకు చాలా ఇష్టం.

## మంచి మాటలు



బి. పుష్పక్ తేజ్
S/o B. SURYA PRAKASH
6వ తరగతి

1) ఎంత చదివావన్నది కాదు... ఆ చదువు మనకు ఎంత సంస్కారం నేర్పిందన్నదే ముఖ్యం.
2) ఇష్టం లేని చదువు కష్టం. చదువు లేని బ్రతుకు నష్టం.
3) నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు. జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు.
4) చదువు చేదుగా ఉంటుంది. కానీ అది ఇచ్చే ఫలాలు ఎప్పుడూ తియ్యగా ఉంటాయి.
5) మనకు రెండు రకాల విద్య అవసరం. ఒకటి జీవనోపాధి ఎలా కల్పించుకోవాలో నేర్పేది. రెండవది ఎలా జీవించాలో నేర్పేది.
6) అందరి మాటలు పట్టించుకుంటే అనుకున్న గమ్యం చేరలేవు.

## అమ్మ



ఆర్. జ్యోతిరామలక్ష్మి
D/o R. L. NARASINGA RAO
6వ తరగతి

రూపం కోవెలలో దేవత ప్రతిరూపం
బిడ్డ సంతోషం కోసం
చేస్తుంది ఎంతో త్యాగం
మనకు దేవుడిచ్చిన పెద్ద వరము
స్వార్థమే లేని మమకారం
అమ్మను మించి ప్రేమించే
మనిషిని చూడలేం మనం
నాన్న కనిపెంచిన మమకారం
ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేని ఋణం
ఆ అనురాగమూర్తికి పాదాభివందనం

## తల్లి ప్రేమ



ఎస్. ఆషా భవాని
D/o S. SIMHACHALAM
8వ తరగతి

రామాపురం అనే ఒక ఊరులో రాము అనే పిల్లవాడు ఉండేవాడు. ఆ పిల్లవాడు బాగా చదువుతాడు. తనకు తన తల్లి తప్ప ఎవరూ లేరు. ఆ తల్లి తన కొడుకుని చదివించడం కోసం అనేక రకాలుగా కష్టపడుతుంది. తన కొడుకుని బాగా చూసుకుంటుంది. ఒక రోజు తన కొడుకు రాము కోసం వాడి పాఠశాలకు వెళుతుంది. అక్కడ రాము తోటి విద్యార్థులందరూ తన తల్లిని చూసి ఒంటికన్ను రాక్షసి అని రామును వెక్కిరిస్తారు. తన తల్లికి ఏదో కారణం వలన ఒక కన్ను మాత్రమే ఉంటుంది. అలా హేళన చేస్తుంటే రాము చాలా బాధపడతాడు.

ఆ తరువాత రాము తన పాఠశాలలలో పెట్టిన అన్ని పోటీలలోను తను పాల్గొంటాడు. వాటిలో రాముకి మొదటి బహుమతి వస్తుంది. ఆ పోటీల కారణంగా ఆ పాఠశాల వారు అందరి విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు రమ్మంటారు. అందుకు రాము తన తల్లిని పాఠశాలకు రావద్దంటాడు. కానీ ఆ తల్లి తన కొడుకు విజయాన్ని చూడడానికి పాఠశాలకు వెళుతుంది. మళ్ళీ రాముని తన స్నేహితులు అలాగే హేళన చేసి నవ్వుతూ రాముని ఏడిపిస్తారు. అందుకు రాము తన తల్లి మీద అరుస్తాడు. తల్లి చాలా బాధపడుతుంది. వంటగదిలో కూర్చుని ఏడుస్తుంది. అది చూసి రాము తన తల్లిని ఓదార్చకుండా, తన తల్లికి దూరంగా వెళ్ళిపోయి సంతోషంగా బ్రతకాలని అనుకుంటాడు.

అనుకున్నట్లుగానే బాగా చదువుకుని, మంచి ఉద్యోగం చేస్తూ, తన భార్య పిల్లలతో సంతోషంగా ఉంటాడు. తన తల్లి వెతుక్కుంటూ తన కొడుకు ఆచూకి తెలుసుకుని వాళ్ళ ఇంటికి వెళుతుంది. అక్కడ రాము తన తల్లి ఎవరో తెలియనట్టుగా ప్రవర్తిస్తాడు. తన తల్లిని ఇంటి నుంచి వెళ్ళగొడతాడు. తన తల్లి వెళ్ళిపోతుంది. కొన్ని రోజుల తరువాత రాముకి తన చిన్నప్పటి పాఠశాల నుంచి ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానం వస్తుంది. అందుకు తన ఊరికి వెళతాడు. అక్కడ దారిలో తన ఇల్లు కనబడితే ఉత్సాహంతో లోపలికి వెళతాడు. అక్కడ తనకో డైరీ దొరుకుతుంది. అందులో తన తల్లి గురించి రాసి ఉంటుంది. తన తల్లికి ఒక కన్ను ఎలా పోయిందో ఆ డైరీలో ఉంటుంది. చిన్నప్పుడు రాముకి ఏక్సిడెంట్‌లో ఒక కన్ను పోతుంది. అందుకు తన తల్లి తన కన్నుని రాముకి ఇచ్చేస్తుందని రాసి ఉంటుంది. ఇది తెలిసి రాము చాలా బాధపడతాడు. తన తల్లితో కలిసి సంతోషంగా జీవిద్దాం అనుకుంటాడు. కాని తన తల్లి అప్పటికే ఒక రోగంతో బాధపడుతూ చివరికి చనిపోతుంది.

నీతి : తల్లి రూపాన్ని కాదు. తల్లి ప్రేమను గుర్తించాలి.

## పిచ్చుక నేర్పిన పాఠం



ఎన్. లక్ష్మీ ప్రసన్న
D/o N. SIVA PRASAD
8వ తరగతి

యవకుడొకడు ఒక జ్ఞాని వద్దకు వెళ్ళాడు. అతడు జ్ఞానితో ఇలా అన్నాడు. "అయ్యా! ఈ ఊళ్ళో నాకు పని దొరకలేదు. ఇక్కడ నాకు ఆదాయానికి మార్గం ఏదీ లేదు. కాబట్టి నేను సుదూరంలో ఉన్న పెద్ద నగరానికి వెళ్ళి ఉద్యోగం చేసుకుంటాను. అందు నిమిత్తం నేడే నేను మన ఊళ్ళో నుండి బయలుదేరుతున్నాను. నేను వెళ్ళే నగరంలో నాకు ఒక మంచి ఉద్యోగం లభించింది. అక్కడ నేను జీవితంలో స్థిరపడాలని నన్ను ఆశీర్వదించండి. అలాగే ఆ యువకుణ్ణి, జ్ఞాని మనసారా ఆశీర్వదించి పంపించాడు.

కొన్ని రోజులు గడిచాక జ్ఞాని అదే ఊళ్ళో ఆ యువకుణ్ణి మళ్ళీ చూసి ఆశ్చర్యపోయాడు. ఆ యువకుడి వద్దకు వెళ్ళి, ఆ జ్ఞాని "నాయనా నువ్వు ఇంకా ఆ నగరానికి బయల్దేరి వెళ్ళలేదా? నువ్వు నన్ను కలుసుకున్న రోజునే, ఉద్యోగార్థం ఊరు విడిచ్చి వెళు తున్నట్లు చెప్పావే?" అని అడిగాడు. అందుకు ఆ యువకుడు ఇలా జవాబిచ్చాడు. " అయ్యా నేను ఆ రోజునే, అప్పుడే బయలుదేరాను. దారిలో నిర్మానుష్యమైన ఎడారి వంటి ప్రాంతం తారసపడ్డది. ఇక్కడున్న ఒక ఈతచెట్టు నీడన కాసేపు విశ్రాంతి కోసం కూర్చున్నాను.

అక్కడ నేనొక దృశ్యం చూశాను. నేను కూర్చున్న చోటుకు కాస్త దూరంలో, ఒక చెట్టు కింద కాలు విరిగిన ఒక పిచ్చుక ఆకలితోనూ, అమిత బాధతోనూ నడవలేక తల్లడిల్లిపోతుండడం కంటపడింది. దాన్ని చూసి నేను ఈ పిచ్చుక దానంతట అదే ఎగిరి వెళ్ళి ఆహారం వెతుక్కోవడానికి దారిలేదే! ఇది ఎలా బతకగలదు? అని ఆలోచిస్తూ ఉండిపోయాను.

"ఇలా నా ఆలోచనలు సాగుతుండగా, ఎక్కణ్ణుంచో ఒక పిచ్చుక ఎగిరి వచ్చింది. అది తన నోటితో ఆహారం తెచ్చి, కాలు విరిగిన పిచ్చుక నోట్లో పెట్టి తినిపించింది. అది చూసి నేను ఆహా కాలు విరిగిన ఈ పిచ్చుకకు కూడా ఆహారం లభించడానికి భగవంతుడు ఒక ఏర్పాటు చేసి ఉంచాడే! అలాంటప్పుడు, మనిషినైన నేను జీవించడానికి భగవంతుడు నాకూ చెయ్యకుండా ఉంటాడా? అని అనుకొని ప్రయాణం రద్దు చేసుకొని, మన ఊరికే తిరిగి వచ్చేశాను"

అంతా విన్న ఆ జ్ఞాని "నాయనా! నువ్వు ఎందుకు ఆ కాలు విరిగిన పిచ్చుకలా ఉండాలని ఆశిస్తున్నావు? తన శ్రమతో తన ఆహారాన్ని సముపార్జించుకొని, మరో పిచ్చుకకు కూడా ఆహారం తీసుకు వచ్చిన ఔదార్యం గల ఆ రెండవ పిచ్చుకగా ఉండాలని నువ్వెందుకు ఆశించడం లేదు?" అని ప్రశ్నించాడు.

ఆ మాటలకు యువకుడికి కనువిప్పు కలిగింది.

"ఇతరుల శ్రమతో జీవించాలి అనుకోవడం హీనాతి హీనం అని గ్రహించి కష్టపడి పనిచేయటం మొదలు పెట్టాడు. తన స్వయం శ్రమతో జీవిస్తూ, ఇతరులకు కూడా సహాయపడాలని ఆశించాలి. ఆకాంక్షించాలి. అప్పుడే మనిషి జీవితానికి సార్థకత చేకూరుతుంది.

# నవంబర్ నెల విశేషాలు

శ్రీమతి ఎం. స్వరూప
ఎం.ఏ (ఇంగ్లీషు), ఎం.యిడి
కరస్పాండెంట్






## బాలల దినోత్సవం (నవంబరు 14)

పండిత జవహర్‌లాల్ నెహ్రు గారి పుట్టినరోజు నవంబరు 14వ తేదీ, దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం జరుపుకుంటాం. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి. స్వయంగా మహాత్మాగాంధీతో పాటు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న త్యాగమూర్తి మన నెహ్రుగారు. నెహ్రు గారికి పిల్లలంటే చాలా యిష్టం. కాబట్టి ఆయన పుట్టినరోజునాడు బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాము.

పండిత జవహర్‌లాల్ నెహ్రు గురించి రెండు మాటలు: పుట్టుకతోనే ధనిక కుటుంబం నుండి వచ్చినా సరే దేశం గురించి, బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన నాయకులలో ఎల్లప్పుడూ మన నెహ్రూ గారు ముందుండేవారు. 1889 నవంబర్14న శ్రీ మోతీలాల్ నెహ్రూ, స్వరూపరాణిలకు జన్మించారు. ఈయన మంచి రచయిత, పండితుడు మరియు చరిత్రకారుడు కూడా. 1916 ఫిబ్రవరి 8న శ్రీమతి కమలా కౌల్ నెహ్రూని వివాహం చేసుకున్నారు. పిల్లలంటే ఆయనకు చాలా యిష్టం. నేటి బాలలే రేపటి పౌరులు అని పేర్కొన్నారు. ప్రేమగా పిల్లలంతా ఆయనను 'చాచా నెహ్రూ' అని పిలిచేవారు. ఈ సందర్భంలో మన గురజాడ విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు.

## గురజాడ వర్ధంతి (నవంబరు 30)




మహనీయుడు, మహాకవి గురజాడ గారి పేరు మీద మన పాఠశాలను నామకరణం చేయడం, ఆ పాఠశాలలో మనందరి భాగస్వామ్యం ఉండడం, నేనైతే ఒక అదృష్టంగా భావిస్తాను. 1978లో పాఠశాల ప్రారంభం నుండే మనం క్రమం తప్పకుండా గురజాడ జయంతి, వర్ధంతుల నాడు మన విద్యార్థులు గురజాడ గారు రాసిన దేశభక్తి గీతంలో నున్న అంశాలతో ప్లే కార్డులు పట్టుకుని ఊరేగింపుగా గురజాడ వారి స్వగృహం నుండి వెళ్ళడం ఒక ఆనవాయితీగా మార్చుకున్నాం.

ప్రతీ సంవత్సరం ఈ రెండు రోజులు అనగా సెప్టెంబరు 21 మరియు నవంబరు 30వ తేదీలలో గురజాడ గారిని ఒక్కసారి మన పురప్రజలకు గుర్తుచేస్తుండడం, అదే సందర్భంలో పాఠశాలలో నైనా లేదా స్థానిక గురజాడ సాంస్కృతిక సమాఖ్యతోనైనా కలిసి సాహిత్య కార్యక్రమంలో భాగస్వాములవుతున్నాము. అలాగే ఈ నెల అంటే 2024 నవంబరు 30వ తేదీనాడు కూడ మనం ఈ కార్యక్రమంలో పాలుపంచు కుంటున్నామని చెప్పడానికి ఒక్కింత గర్వంగానూ, ఆనందంగానూ ఉంది. ఈ సందర్భంలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో పాల్గొన్న మన గురజాడ విద్యార్థులందరికీ అభినందనలు తెలుపుతున్నాను.

దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అని గళమెత్తిన మన గురజాడ వారు బాల్యవివాహాలు, కన్యాశుల్కం లాంటి దురాచారాల్ని రూపుమాపాలని "పూర్ణమ్మ కథ' అనే రూపకం, కన్యాశుల్కం అనే నాటకాన్ని రచించారు. ఆయన రాసిన యితర రచనలు మీ పేరేమిటి? పెద్ద మసీదుర మాటామంతీ, ముత్యాల సరాలు, దిద్దుబాటు, కన్యక మొదలగునవి.

This Newsletter is Published by GURAJADA SCHOOL, Cantonment, Vizianagaram-535003.
Editor : Dr. M.V.R.Krishnaji, Director
E-mail :gurajadaschool@gmail.com Phone : 9440193517
Designed by Frontline Services, Gurajada Apparao Road, Vizianagaram-535002.